# Economics Dept. Activities 2015-16

### (1) Teach Back 23.09.15

Teach Back sessions were taken up by the bright students who chose a topic of their choice and taught the rest of the class with a lot of enthusiasm.





**(2) Guest Lecture 05.10.15**

A guest lecture was arranged on ‘Why & How to Study Economics’ with Sri B. Srinivasarao, Lecturer in Economics, PR Govt. Degree College, Kakinada as Resource Person.









**(3) Lakhon Mein Ek 04.12.15**

*Lakhon mein ek* by PRATHAM is launched for enhancing the quality of primary education in the country. Sri D. Somasundar, former president, Andhra Pradesh Union of Working Journalists, motivated the students for their voluntary service in the program.






● 'లక్షల్లో ఒకరు' వలంటీర్ల శిక్షణ

భీమవరం ఎడ్యుకేషన్ : పాఠశాల విద్యా పునాదిని పటిష్టం చేయడానికి లక్షల్లో ఒకరు ఉద్యమం ప్రారంభమైందని వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డి. సోమసుందర్ తెలిపారు. ఆర్ఆర్డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జరిగిన 'లక్షల్లో ఒకరు వలంటీర్ల శిక్షణ' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జాతీయస్థాయిలో లక్ష గ్రామాల్లో మూడేళ్ల పాటు 'లక్షల్లో ఒకరు' ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు. 3వ తరగతి నుంచి 8వ తరగతి వరకు చదివే పిల్లల పఠన, గణిత సామర్థ్యాలను చిన్న పరీక్ష ద్వారా అంచనా వేయడం, ఆ తరువాత అవసరమైన పిల్లలకు అదనపు తోడ్పాటు అందించడం దీని లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులను భాగస్వాములు చేస్తున్నామని సోమసుందర్ తెలిపారు. అసర్ జిల్లా మాస్టర్ ట్రైనర్ వై.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పిల్లలకు పరీక్ష నిర్వహించే పద్ధతిని వివరించారు. జాతీయస్థాయి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం తమ కళాశాలకు కల్పించడం సంతోషంగా ఉందని కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ఎం పద్మనాభం, ఎకనామిక్స్ అధ్యాపకురాలు కె. స్వరూపరాణి పేర్కొన్నారు. పట్టణం, పరిసర గ్రామాల్లోను లక్షల్లో ఒకరు సర్వే నిర్వహిస్తారన్నారు.



**(4) National Education Day 07.11.15**

National Education Day celebrations were organized by the Dept. of Economics & NSS with a special reference to the program *Lakhon mein ek*. Sri D. Somasundar, former president, APUWJ and Sri Y. Rajendra Prasad spoke and interacted with the students on this occasion.




సమావేశంలో మాట్లాడుతున్న ఏపీడబ్ల్యూజే మాజీ అధ్యక్షుడు సోమసుందర్

**'ప్రాథమిక స్థాయి నుంచి విద్యలో నాణ్యత పెరిగేలా ఎన్ఎస్ఎస్ కృషి చేయాలి'**

**భీమవరం :** దేశాభివృద్ధికి పునాదులు వేసే ప్రాథమిక విద్యారంగంలో నెలకొన్న సామాజిక పరిస్థితులు, వనరుల కొరత వంటి కారణాల రీత్యా ప్రతిభావంతులైన విద్యార్థులు తయారు కాలేకపోతున్నారని వారి మెదడుకు పదును పెట్టేందుకు ఈ రంగంలో ఉన్న సమస్యలను గత పదేళ్ళుగా ప్రథమ్ అనే సంస్థ అధ్యయనం చేసి పరిష్కారానికి కృషి చేస్తోందని ఏపీయూడబ్ల్యూజే మాజీ అధ్యక్షుడు, ప్రథమ్ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ డి సోమసుందర్ అన్నారు. శనివారం నాడు పట్టణంలోని ఆర్ఆర్డీఎస్ ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రథమ్ సంస్థ గత పదేళ్ళుగా దేశంలో 600జిల్లాల్లోని గ్రామాల్లో అధ్యయనం చేస్తూ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో బోధన సమస్యలు వంటివి అధ్యయనం చేస్తూ కేంద్రానికి నివేదిస్తుందన్నారు. ఈ ప్రకారమే విద్యారంగంలో సంస్కరణలు అమలవుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు విద్యాసంస్థల్లో వసతుల కల్పన జరిగిందని, అయితే విద్యాబోధనలో మెరుగుపరచడానికి 'లాఖోమే ఏక్(లక్షల్లో ఒకరు)' కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులను తీర్చిదిద్దడానికి రూపొందించిన తేలికపాటి విద్యాసిలబస్‌ను వారికి తెలియచేయడానికి ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సహకరించాలని, వీరే లక్షల్లో ఒకరుగా ఉండి సమాజానికి సేవలు అందించాలని కోరారు. కార్యక్రమ లక్ష్యాలను రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ యాళ్ళబండి రాజేంద్రప్రసాద్ వివరించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సహకారం గురించి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ జె సునాథ్‌నందన్ వివరించారు. విద్యార్థులు మంచి లక్ష్యాలను అలవర్చుకుని ప్రతిభావంతులు కావాలని సిటికే బుల్(విసివి) సీఈవో కె ప్రేమ్‌కుమార్ సూచించారు. ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కె స్వరూపరాణి, అక్కిరాజు, పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

@@@